RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 సంచిక : 43 శుక్రవారం 22. 5. 2026 ఎడిటర్ : జేరిపోతుల సంపత్ పేజీలు : 8 వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## సంక్షోభ ప్రభావాలపై కేంద్ర కేబినెట్ కీలక చర్చ

11 నెలల తర్వాత మోదీ అధ్యక్షతన కీలక సమావేశం

చమురు ధరలు, ఆర్థిక ప్రభావాలపై సమీక్ష

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన గురువారం సాయంత్రం కేంద్ర మంత్రిమండలి కీలక సమావేశం జరిగింది. దాదాపు 11 నెలల తర్వాత నిర్వహించిన ఈ కేబినెట్ సమావేశంలో దేశంలోని ప్రస్తుత పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, అంతర్జాతీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం.





## ఎబోలా వైరస్ విజృంభణ

ఇండియా-ఆఫ్రికా సమిట్ వాయిదా.. కేంద్రం ముందు జాగ్రత్తలు

## సరస్వతీ నమస్తుభ్యం

ఘనంగా సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం

- కంచి పీఠాధిపతి రాక
- పుణ్యస్నానాలు చేసిన మంత్రులు



త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వర తీరంలో ఆధ్యాత్మిక పండుగ వాతావరణం సంతరించుకుంది. దేశంలోనే అత్యంత పవిత్రమైనదిగా భావించే సరస్వతీ నది అంత్య పుష్కరాలు గురువారం ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి సమక్షంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఈ పుష్కర వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి, అధికారికంగా అంత్య పుష్కరాలను నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

2లో

## జర్నలిస్టులకు ఆర్థిక సాయం

21 మందికి మంజూరు చేసినట్లు వెల్లడి





## కార్మికులకు శుభవార్త

### కనీస వేతనాలు అమలుకు నిర్ణయం



- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కేటీఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2

తెలంగాణలోని కోట్లాది మంది కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక తీపి కబురు అందించింది. శ్రమజీవుల చిరకాల డిమాండ్‌ను నెరవేరుస్తూ రాష్ట్రంలో కనీస వేతనాలను భారీగా సవరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, కాలయాపన వల్ల రాష్ట్రంలో దాదాపు 1.11 కోట్ల మంది కార్మికులు దశాబ్ద కాలంగా తీవ్రంగా నష్టపోయారని, అందుకే తాము అధికారంలోకి రాగానే ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి సభ్యులుగా కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. వివిధ కార్మిక సంఘాలు, యాజమాన్యాలు, భాగస్వామ్య పక్షాలతో ఈ కమిటీ జరిపిన సుదీర్ఘ చర్చల అనంతరం ఇచ్చిన నివేదికను ప్రభుత్వం పూర్తిగా ఆమోదించిందని సీఎం ప్రకటించారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత



- సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్
- రాజీవ్‌కు నివాళి అర్పించిన సీఎం రేవంత్

2

## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా క్రీడా దినోత్సవం

## ఉత్తర తెలంగాణకు కేంద్రం కానుక

మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్‌కు ఆమోదముద్ర

5,818 కోట్లతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు.. గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ

### మేడారం, భద్రాచలం భక్తులకు ఊరట



2



## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

ఎండల తీవ్రతతో రికార్డు ఉష్ణోగ్రతలు

పిడుగురాళ్లలో 48.1.. ముత్తారంలో 46.5 డిగ్రీలు నమోదు

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు఼ దారెత్తిస్తున్నాయి. రోజురోజుకూ అంతకంతకూ పెరుగుతున్న ఎండల తీవ్రతతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి.



2

## బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

119 నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల నియామకం

డిజిటల్ యాప్ ద్వారా సభ్యత్వాల పునరుద్ధరణ

## ఆగని గోవధ



- హిందువుల మనోభావాలతో ఆటలాడితే సహించం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



## పంట కొనుగోళ్లపై మొద్దు నిద్ర వీడాలి

కాంటా పెట్టని కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది

రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఘాటు బహిరంగ లేఖ

రైతుల ఆత్మహత్యలు, కొనుగోలు కేంద్రాల సమస్యలపై మండిపాటు

రాష్ట్రంలో పంట కొనుగోళ్ల సంక్షోభంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)



# సరస్వతీ నమస్తుభ్యం

## ఘనంగా సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం

## కంచి పీఠాధిపతి రాక.. పుణ్యస్నానాలు చేసిన మంత్రులు

**ఉద్యమ కెరటం, కాళేశ్వరం:** సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

## 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిల నియామకం



**హైదరాబాద్, మే 21:** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం అధినేత కేసీఆర్ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. డిజిటల్ పక్రియలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు జరగనుంది. 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను బీఆర్ఎస్ అధినేత నియమించారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలకు తెలంగాణ భవన్‌లో ఐటీ నిపుణులతో డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. సభ్యత్వ నమోదు కోసం డిజిటల్ యాప్‌ను రూపొందించారు. తెలంగాణ భవన్‌లో శిక్షణ తర్వాత.. పార్టీ జిల్లా కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నారు. పోలింగ్ బూత్‌కు ఇద్దరు చొప్పున వారం రోజుల పాటు శిక్షణ శిబిరాలు నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన తర్వాత.. సభ్యత్వ పునరుద్ధరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభించనున్నారు.

# జర్నలిస్టులకు ఆర్థిక సాయం

## 21 మందికి మంజూరు చేసినట్లు వెల్లడి

**హైదరాబాద్, మే 21:** జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి 21 మందికి ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ 5వ సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆర్థిక సహాయం కోసం వచ్చిన 29 దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించి 17 మంది మ-రణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, తీవ్ర ప్రమాదాలకు గురైన, దీర&ర్ఘకాలికంగా అనారోగ్యం బారిన పడిన నలుగురు జర్నలిస్టులకు కూడా కమిటీ ఆర్థిక సహాయం మంజూరు చేసింది. కమిటీ సమావేశంలో ఎంపికైన 17 మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం, అలాగే ఆయా కుటుంబాలకు ప్రతి నెల మూడు వేల రూపాయల చొప్పున పెన్షన్ ఐదు సంవత్సరాల పాటు అందజేస్తామని ఆయన తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలలో ఎల్.కే.జి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు ఒక వెయ్యి రూపాయల చొప్పున ట్యూషన్ ఫీజును మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. నలుగురు అనారోగ్యం బారిన పడిన వర్కింగ్ జర్నలిస్టులకు జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కమిటీ సమావేశంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణ చందర్ రావు, మేనేజర్ డి.ఆర్.ఎస్. శైలెశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్ధిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కేటీఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ తెలంగాణ వాణి)** కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

## సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్

## రాజీవ్‌కు నివాళి అర్పించిన సీఎం రేవంత్



**హైదరాబాద్ తెలంగాణ వాణి)** దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణకు కేంద్రం కానుక

## మణుగూరు-రామగుండం

## కొత్త రైల్వే లైన్‌కు ఆమోదముద్ర

## రూ.5,818 కోట్లతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు

## గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ..

## మేడారం, భద్రాచలం భక్తులకు ఊరట



న్యూఢిల్లీ, మే 21: తెలంగాణ రవాణా రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న మణుగూరు--రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.5,818.45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును పబ్లిక్--ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో నిర్మించనున్నారు. 207.8 కిలోమీటర్ల పొడవుతో నిర్మించనున్న ఈ రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుంచి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్, కాజీపేట మీదుగా ప్రయాణించాల్సి వస్తుండగా, కొత్త లైన్ అందుబాటులోకి వస్తే దాదాపు 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ ప్రాజెక్టుతో ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలకు తొలిసారిగా రైల్వే కనెక్టివిటీ లభించనుంది. మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర, భద్రాచలం దేవస్థానానికి వెళ్లే భక్తులకు ప్రయాణం మరింత సులభతరం కానుంది. అదేవిధంగా సింగరేణి బొగ్గు గనుల నుంచి బొగ్గు, ఖనిజాలు, ఎరువులు తదితర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ లైన్ కీలకంగా మారనుంది. దీంతో పారిశ్రామిక రవాణా వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రాజెక్టు కోసం డీపీఆర్ తయారీ, భూసేకరణ, అనుమతుల బాధ్యతలను రైల్వే శాఖ చేపడుతుంది. నిర్మాణ పనులు, నిధుల సమీకరణ బాధ్యతలను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థలకు అప్పగించనున్నారు. త్వరలో టెండర్లు ఆహ్వానించనున్నట్లు సమాచారం. మొదటి ఏడాదిలో భూసేకరణ పూర్తి చేసి, ఐదేళ్లలో మొత్తం ప్రాజెక్టును పూర్తిచేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలా ఉండగా, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో కలిశారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, ఎంఎంటీఎస్ సేవల మెరుగుదల, 42 ప్రధాన రైల్వే స్టేషన్ల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణలో రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

**కొత్తగూడెం మే 21 (తెలంగాణ వాణి)**

భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని, కంప్యూటర్, టెలికాం విప్లవానికి ఆద్యుడు ఆయనేన్నారు. ఓటు హక్కును 18 సంవత్సరాలకు కల్పించి యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించిన మహనీయుడని, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేశారన్నారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన అమరజీవి ఆయన" అని కొనియాడారు.దేశ అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ కన్న కలలను సాకారం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధనకు అంకితభావంతో పని చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మైనారిటీ, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దలు,జిల్లా సీనియర్ నాయకులు ఆళ్ల మురళి , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, జిల్లా అధికార ప్రతినిధి వై శ్రీనివాస్ రెడ్డ్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తల్లులే తొలి గురువులు

### ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ జిల్లా కో ఆర్డినేటర్ దయా అరుణ



**ధర్మారం: మే 21(తెలంగాణ వాణి )**

ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాటలో భాగంగా అంగన్వాడీ టీచర్లు,తల్లుల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా చైల్డ్ అండ్ ఉమెన్ వెల్ఫేర్ జిల్లా కో ఆర్డినేటర్ దయా అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు పిల్లలకు తొలి గురువులని, చిన్నతనం నుండే విద్యార్థులకు మంచి అలవాట్లు నేర్పించాల్సిన బాధ్యత తల్లులపై ఉందని తెలిపారు.అలాగే అంగన్వాడీ పూర్తి చేసుకున్న విద్యార్థులను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. విద్యార్థుల సంరక్షణ, భద్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. జిల్లాలో ఒంటరి మహిళలు, అనాథలు, వృద్ధుల కోసం నిర్వహిస్తున్న సంరక్షణ కేంద్రాల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాథజానో పాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న పథకాల గురించి వివరించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు శ్రీలత, శారద,అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, వినోద, తల్లుల కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కొత్తగూడెం సింగరేణి మే 21 (తెలంగాణ వాణి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వీకేసీమ్ ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా పెనగడప గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈ వైద్య శిబిరానికి గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపించి, ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. వీకేసీమ్ ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు మాట్లాడుతూ, ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి, వి.కె.సి.ఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు , వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్ , ఏఐటీయూసీ నాయకులు ఎం.ఆర్.కే ప్రసాద్, ఐఎన్టియుసి నాయకులు గోపు కుమార్ ,ఇతర వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటిన మహోన్నత రాజీవ్ గాంధీ

- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- కొత్వాల నాయకత్వంలో రాజీవ్ కు కాంగ్రెస్ ఘన నివాళులు



**పాల్వంచ మే 21 (తెలంగాణ వాణి)**

భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కి ఘనంగా నివాళులర్పించారు. గురువారం పట్టణ పరిధిలోని రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరనీయమన్నారు.?అఖిల భారత కాంగ్రెస్ నేత, రాజీవ్ కుమారుడు రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసినప్పుడే రాజీవ్ గాంధీకి ఘనమైన నివాళి అని కొత్వాల అన్నారు.?ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దంతెబోయిన నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణరావు, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, వై. వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, ఎస్. కె. ఖాజామియా, బొశెట్టి సాంబయ్య, సయ్యద్ కరీం, బూసి శ్రీనివాస్, ఎస్. కె. బాషా, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, షఫీ, రఫి, కూరగాయల మార్కెట్ కమిటీ నాయకులు శివ, సత్యనారాయణ, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ఎనర్జీ నిల్వ సింగరేణికి సిరులు

- మిగులు సోలార్ విద్యుత్కు విలువ తెచ్చిన సింగరేణి
- మిగులు సోలార్ విద్యుత్ను నిల్వ చేస్తున్న బీఈఎస్ఎస్
- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో రాష్ట్రంలోనే తొలి అతిపెద్ద ప్రాజెక్టు సింగరేణిలో ఏర్పాటు
- నాలుగు నెలల్లోనే సత్ఫలితాలు...
- బీఈఎస్ఎస్తో రూ.26 లక్షల ఆదా





**కొత్తగూడెం సింగరేణి మే 21 (తెలంగాణ వాణి)**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ సత్ఫలితాన్ని ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే ఈ వ్యవస్థ సింగరేణికి ఆర్థిక లబ్ధి చేకూర్చుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు నాలుగు నెల క్రితం మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సింగరేణి సోలార్ ప్లాంట్కు అనుబంధంగా 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ నెలకొల్పడం జరిగింది. ఇందు కోసం రూ.2.5 కోట్లను యాజమాన్యం వెచ్చించింది.

**= బీఈఎస్ఎస్ ఉపయోగం ఏమిటి?**

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే 8 చోట్ల 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. వీటిలో 147 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఓపెన్ యాక్సెస్ ప్లాంట్లుగా, మిగిలిన 98.50 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఇన్ హౌజ్ ప్లాంట్లుగా గుర్తించి తెలంగాణ విద్యుత్తు గ్రిడ్డులకు అనుసంధానం చేసింది. ఈ ఇన్ హౌజ్ ప్లాంట్ల విద్యుత్తును కూడా తెలంగాణ విద్యుత్ శాఖ గ్రిడ్లకు అనుసంధానం చేసినప్పటికీ విద్యుత్ ఒప్పందం ప్రకారం ఇక్కడ స్థానిక అవసరాలకు వాడగా మిగిలిన విద్యుత్తుకు మాత్రం తెలంగాణ డిస్కము ఎటువంటి చెల్లింపులు జరపదు. మిగులు విద్యుత్తును కేవలం ఉచితంగానే గ్రిడ్డుకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా ఇన్ హౌస్ ప్లాంట్ల నుండిరోజుకు వేలాది యూనిట్ల మిగులు విద్యుత్తును ఎటువంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా గ్రిడ్ కు సరఫరా చేయడం జరుగుతోంది. అయితే ఈ మిగులు విద్యుత్తును కూడా సొమ్ము చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక మెగావాట్ సామర్థ్యం గల బీఈఎస్ఎస్ ను మందమర్రి ప్లాంట్లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది.మందమర్రిలో గల 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ సమర్థంగా పనిచేస్తూ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియా లలోని గనులకు, కాలనీలకు అవసరమైన విద్యుత్తును అందిస్తోంది. అయితే స్థానిక విద్యుత్తు అవసరాలకు సరిపోగా ఇంకా కొంత విద్యుత్తు మిగిలిపోతుంది. ఈ నేపథ్యంలో మందమర్రి ప్లాంటు లో జనవరి నెలలో బ్యాటరీ ఎనర్జీ స్టోరీ సిస్టం ను సింగరేణి ఏర్పాటు చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు బిఈఎస్ఎస్ యూనిట్ స్థానిక అవసరాలకు వినియోగించగా ఇంకా మిగిలిన 3,35,485 యూనిట్ల విద్యుత్తును నిల్వ చేసుకొని అవసరమైన సందర్భంలో వినియోగించుకుంది. తద్వారా సింగరేణి సంస్థకు రూ. 25,66,460 ఆర్థిక లబ్ధి చేకూరింది.

ఒక మెగావాటు సామర్థ్యం గల బీఈఎస్ఎస్ యూనిట్ ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్తును ఆదా చేయడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బీఈఎస్ఎస్ విజయవంతం అవడంపై సింగరేణి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు యాజమాన్యం ప్రకటించింది.

# అక్రమ మట్టి రవాణాలో జేసీబీ,రెండు ట్రాక్టర్ల సీజ్



**వేములవాడ,మే 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

వేములవాడ అర్బన్ మండల పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు వేములవాడ టౌన్ పోలీసులు బుధవారం తెల్లవారు జామున జరిపిన మెరుపు దాడుల్లో భారీగా మట్టిని తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నారు. ?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం తెల్లవారుజామున సుమారు 5:00 గంటల ప్రాంతంలో పోలీస్ సిబ్బంది వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామ పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అక్కడ రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీ సహాయంతో చట్టవి రుద్ధంగా మట్టిని లోడ్ చేస్తుండటాన్ని పోలీసులు గమనించారు. ?అనుమానం వచ్చిన పోలీసులు సదరు వాహనాలను నిలిపివేసి, మట్టి తవ్వకాలకు మరియు రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలను చూపించాల్సిందిగా కోరగా అయితే అక్కడున్న వ్యక్తులు ఎలాంటి చెల్లుబాటు అయ్యే ప్రభుత్వ అనుమతి పత్రాలను చూపించ లేకపోయారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో వారిని నిలదీయగా తాము అక్రమంగా మట్టిని తవ్వి, ట్రాక్టర్ల ద్వారా తరలించి, విక్రయిం చడం ద్వారా అక్రమంగా లాభాలు పొందుతున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. ఈ వ్యవహారంలో అక్రమ రవాణాకు పాల్పడు తున్న ముగ్గురు డ్రైవర్లు మరియు ముగ్గురు వాహన యజమా నులను పోలీసులు గుర్తించారు. వీరందరిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో పట్టుబడిన ఒక జేసీబీ, రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.?స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి, ఇసుక తవ్వకాలు జరిపినా లేదా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలా పాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని, ప్రజలు కూడా ఇలాంటి విషయాలపై సమాచారం అందించాలని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ స్పష్టం చేశారు.

## వేములవాడ రూరల్ మండలంలో డ్రగ్స్ గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

- కిరాణా,పాన్ షాప్స్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు
- మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తప్పవు
- ఎస్ఐ వెంకట్రాజం

**వేములవాడ రూరల్,మే 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

వేములవాడ రూరల్ మండలంలోని గ్రామాలలో కిరాణా, పాన్ షాప్స్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్,గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం పై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం పేర్కొన్నారు.



## అక్టోబర్1, 2026 నాటికి ఓటర్ల తుది జాబితా అధికారిక ప్రచురణ

- 18 ఏళ్లు నిండే వారందరికీ ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం
- జూన్ 25 నుండి జూలై 24 వరకు జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే

**పెద్దపల్లి: మే,21(తెలంగాణ వాణి ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ – ) కార్యక్రమాన్ని చేపట్టి అక్టోబర్ 1, 2026 నాటికి ఓటర్ల తుది జాబితా అధికారిక ప్రచురణ చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా, పక్కాగా రూపొందించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నిర్దేశిత షెడ్యూల్కు అనుగుణంగా ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.01.10.2026 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరినీ అర్హులుగా పరిగణిస్తూ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన తాజా షెడ్యూల్ను జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జూన్ 15 నుండి జూన్ 24 వరకు అధికారులకు శిక్షణ, అవసరమైన ఫారాల ముద్రణ జరుగుతుందని, జూన్ 25 నుండి జూలై 24 వరకు సంక్షిప్తంగా నెల రోజుల పాటు బి.ఎల్.ఓలు జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తారని ఆయన వివరించారు. ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్ ప్రకారం జూలై 24 లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అనంతరం చేసి, జూలై 31న సవరించిన ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని తెలిపారు. ఈ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్ల స్వీకరణకు జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు గడువు ఉంటుందని , వచ్చిన క్లెయిమ్లు అభ్యంతరాలన్నింటినీ జూలై 31 నుండి సెప్టెంబర్ 28 లోగా పూర్తిగా పరిష్కరించి అన్ని ప్రక్రియలు ముగిసిన తర్వాత అక్టోబర్ 01, 2026 న ఓటర్ల తుది జాబితాను అధికారికంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు తహశీల్దార్లు ఈ షెడ్యూల్ను అత్యంత కచ్చితత్వంతో పాటించాలని కలెక్టర్ తెలిపారు.జూన్ 25 నుండి ప్రారంభం కాబోయే ఇంటింటి సర్వేలో బి.ఎల్.ఓలు ప్రతి ఇంటినీ సందర్శించి అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరణించిన లేదా వలస వెళ్లిన ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టాలని సూచించారు. కొత్త సాంకేతిక ఐటీ విధానాలపై బి.ఎల్.ఓలు సూపర్వైజర్లకు తగిన శిక్షణ ఇవ్వాలని, అవసరమైన చోట కొత్త బి.ఎల్.ఓలను నియమించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన పౌరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని, కొత్తవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





## హోమ్ గార్డ్ కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందజేత

**రాజన్న సిరిసిల్ల,మే 21 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**

జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిసిఆర్బిలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్యకు యాక్సిస్ బ్యాంక్లో సాలరీ అకౌంట్ ఉన్నందున యాక్సిడెంటల్ డెత్ కింద మంజూరు కాబడిన 30 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం ఎస్పీ మహేష్ బి.గితే చేతుల మీదుగా దేవయ్య కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన హోమ్ గార్డ్ దేవయ్య మరణం పోలీస్ శాఖకు తీరని లోటని,దేవయ్య కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పోలీస్ సిబ్బంది,హోమ్ గార్డులు తమ విధులను నిర్వర్తించే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, ఆర్ఐ రమేష్, యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం, దేవయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తహశీల్దార్కు వినతి పత్రం అందించిన బాజపా శ్రేణులు

**ధర్మారం :మే 21( తెలంగాణ వాణి )**

భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తీగుళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో భాజపా శ్రేణులు గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ నవీన్ రావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత ఉన్నందున రైతులకు సరిపడా గన్ని బ్యాగులను టోకెన్ పద్ధతిలో అందించి వెంటనే కాంటాలునిర్వహించాలని,కొనుగోలు కేంద్రాలలో సరిపడా హమాలీలను, లారీలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని వినతి పత్రంలో డిమాండ్ చేశారు. ధాన్యం లిఫ్టింగ్ చేసిన వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని రైతులు రోడ్డు ఎక్కిన తర్వాత స్పందించడం కాకుండా రైతు రోడ్డు ఎక్కే పరిస్థితి రాకుండా చూడడమే నిజమైన పాలనని బిజెపి నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన మండల బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మేడవేణి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగం, మండల ఉపాధ్యక్షులు దేవి కొమురేష్, బీజేవైఎం



మండల అధ్యక్షుడు మామిడి చెందు, వార్డు సభ్యులు మందపల్లి సాయిరాం, నాయకులు నాడెం మల్లేశం, వన్నెల బాలిరెడ్డి, వేముల సుభాష్, కోటగిరి నర్సయ్య, పుట్ట శ్రీనివాస్, బండారి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

BRS పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్

**మెదక్ / టేక్మాల్ మే 21 ( తెలంగాణవాణి ప్రతినిధి )**



టేక్మాల్ యాసంగి ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీ=ూ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ తీవ్రంగా విమర్శించారు.
బుధవారం ఆయన మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వానాకాలం సాగుకు సిద్ధం చేసుకోవలసిన సమయంలో రైతులు ధాన్యం అమ్ముకోలేక కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నరని అన్నారు .సెంటర్లు ఓపన్ చేయడమే కాదు వడ్లు మిల్లులకు వెళ్ళేవిదంగా సూడాలని తూకం చేసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించడానికి లారీలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని.రైతుల సమస్యలు పరిష్కరించడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.తూకం చేసిన ధాన్యాన్ని 24 గంటల్లో మిల్లులకు తరలించి రైతులకు ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధర చెల్లించాలన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించకపోతే, రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## సత్యసాయి సేవా సమితి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**భువనగిరి మే: 21(తెలంగాణ వాణి విలేకరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం భువనగిరి కొత్త బస్టాండ్ ఆవరణలో ప్రజలకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ సోమ కృష్ణమూర్తి, సభ్యులు రాచమల్ల వినోద్ కుమార్ లు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం, మజ్జిగ పంపిణీ, అన్నదానం చేయడం లాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీర్వాదంతో చేసే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు బుస్స శ్రీనివాస్, అరుణ్ కిషోర్ ఎన్. విజయ్ కుమార్, సీ. హెచ్ . రాజు, శ్రీధర్ మోహన్, మహిళా సభ్యులు సి. హెచ్ ప్రవీణ, పి. రజని, సోమ సరస్వతి, వాకిటి అరుణ, భువనగిరి బస్ స్టేషన్ మేనేజర్ వెంకటయ్య , కంట్రోలర్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు



**మల్లాపూర్:మే21తెలంగాణ వాణి విలేకరి)**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధర్మపురి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ జువ్వాడి రత్నాకర్ రావు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి,పలు గ్రామాల సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.కోటగిరి ఆనంద్, బొల్లం రఘువర్ధన్, రాజేందర్, పలువురు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు 5,116/- రూ॥ లు సమర్పించిన పెండం పాండు దంపతులు



**రాజపేట మే: 21(తెలంగాణ వాణి విలేఖరి)**
రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ను గురు వారం పంచమి పునర్వసు నక్షత్రం పర్వదినాన్ని పునస్కరించుకొని చిన్న గౌరాయపల్లి గ్రామానికి చెందిన పెండం పాండు పావని దంపతులు స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాస చార్యులు వారికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీ స్వామి వారి శాశ్వత ధూపదీప నైవేద్యం కు ఫిక్స్ డిపాజిట్ కి రూ" 5,116/- రూపాయలను ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామికి అందజేశారు. పాండు పావని దంపతులను, ఆలయ వైస్ చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు వారిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి అభినందించారు . కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ప్రభుత్వ లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల,మే 21 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో జల సంచాయ్ - జన్ భాగిదారి కింద ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా, గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు కూలీలకు ఉపాధి హామీ కింద ఉపాధి కల్పించాలని సూచించారు. ప్రతి రోజూ 150 మంది పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. పని చేసే చోట నీడ సదుపాయం, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. నిరక్షరాస్య కూలీలు ఉల్లాస్ కింద చదువు నేర్చుకోవాలని పేర్కొన్నారు.రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.

**కొనుగోలు కేంద్రంలో తనిఖీ :**





తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. ఇప్పటి దాకా ధాన్యం ఎంత వచ్చింది..? ఎంత కొనుగోలు చేశారు..? ఎంత ఏ రైస్ మిల్లుకు తరలించారో ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని సూచించారు. ఈ పరిశీలనలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, సర్పంచ్ లక్ష్మీరాజం, ఎంపీడీఓ రమేష్, ఇంచార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరిపై కాంగ్రెస్ నాయకుడు తీవ్ర ఆగ్రహం

- ప్రజల సమస్యలపై వార్త రాసినందుకు బెదిరింపులు
- గ్రామస్తులు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు
- అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తుల డిమాండ్

**రామకృష్ణాపూర్, మే 21 (తెలంగాణ వాణి):**
ప్రజా సమస్యలను పత్రికల ద్వారా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లే విలేకరులపై కాంగ్రెస్ నాయకులు కక్షసాధింపు చర్యలకు దిగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది గ్రామంలో నెలకొన్న సీసీ రోడ్డు ఇరువైపులా గుంతల సమస్యపై వార్త ప్రచురించినందుకు గాను..రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ విలేఖరిపై స్థానిక కాంగ్రెస్ ఐదవ వార్డు కౌన్సిలర్ భర్త దాముక రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరింపులకు దిగారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని అమరవాది గ్రామంలో రెండు నెలల క్రితం సీసీ (సిమెంట్) రోడ్డు నిర్మించారు. అయితే, కాంట్రాక్టర్ గానీ, సంబంధిత మున్సిపల్ అధికారులు గానీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో రోడ్డు చాలా ఎత్తుగా మారి, ఎదురెదురుగా వచ్చే వాహనాలకు దారి ఇచ్చే క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై గ్రామస్తులు పలుమార్లు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో, కొందరు స్థానికులు తమ ఇళ్ల ముందు సొంత డబ్బులు వెచ్చించి కంకర పోయించు కున్నారు. ప్రజల ఆవేదనను గమనించిన విలేకరి ఈ ఇబ్బందులపై పత్రికలో కథనాన్ని ప్రచురించారు.ఈ వార్తా కథనంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ భర్త దాముక రమేష్.. స్థానిక రాజీవ్ చౌక్ వద్ద గల రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా అక్కడికి వచ్చిన విలేకరులపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ నాయకుల సమక్షం లోనే విలేకరిని అడ్డుకుని.. "మా వార్డుపై వార్త ఎట్లా రాస్తావు?" అంటూ తీవ్ర పదజాలంతో దూషించి, బెదిరింపులకు దిగారు. ఇక్కడ వార్డు కౌన్సిలర్ దాముక శిరీష కాగా, ఆమె భర్త రమేష్ తానే కౌన్సిలర్ అన్నట్లుగా పెత్తనం చెలాయిస్తూ, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి, తక్షణమే సీసీ రోడ్డు ఇరువైపులా మట్టి నింపి ప్రమాదాలను నివారించాలని అమరవాది గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్, మే:21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో కొనసాగుతున్న వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటి వరకు జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం, తూకం వేసిన ధాన్యం ఎంత ఉందో వాకబు చేశారు. తగినంత మంది హమాలీలు, లారీల ద్వారా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని గోదాములకు తరలిస్తూ ఉండాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా



ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌తో ఆకస్మిత తనిఖీలు

**-మాదకద్రవ్యాల నియంత్రణ లక్ష్యం: ఎస్సై శ్రీధర్**

**రామకృష్ణాపూర్,మే 21 (తెలంగాణ వాణి):**
పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మంచిర్యాల నార్కోటిక్ బృందం రామకృష్ణాపూర్ పోలీసులు సంయుక్తంగా యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ తో గురువారం 'బి'జోన్, ఏరియా హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటళ్లు, పాన్ షాపులు, అనుమానాస్పద ప్రదేశాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు వంటి నిషేధిత వస్తువులు విక్రయించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సై శ్రీధర్ హెచ్చరించారు. గంజాయి మాదకద్రవ్యాల నియంత్రణ, యువత మత్తు పదార్థాల బారిన



పడకుండా కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## జనగణన ప్రక్రియలో భాగమైన ఇండ్ల గణనను పకడ్బందీగా పూర్తి చేయాలి

**రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ భారతి హోలికేరి.**

**నిర్మల్, మే:21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జనగణన ప్రక్రియలో భాగమైన ఇండ్ల గణనను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ భారతి హోలికేరి అధికారులను ఆదేశించారు. జనగణన డైరెక్టర్, హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నిర్వహణ గురించి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల వారిగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ప్రక్రియ ఎక్కడివరకు వచ్చింది అని తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ వివరాలను సమీక్షించారు. ఎటువంటి తప్పులకు తావు లేకుండా, పూర్తి పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. నిర్దేశించిన ప్రశ్నలు ప్రజలకు అర్థమయ్యేలా అడగాలని అన్నారు. ఉన్నతాధికారులు ఇండ్ల గణన ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు.
కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి, జిల్లా కలెక్టర్ భవేశ్




మిశ్రా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న ఇండ్ల గణనకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. నిర్ణీత సమయానికి, పారదర్శకంగా ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేస్తామని వివరించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ వీసీ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి పట్టణ వైస్ ప్రెసిడెంట్‌గా ఏడుకోల పవన్ కుమార్

**మందమర్రి మే 21 (తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి పట్టణ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా పట్టణా నికి చెందిన శ్రమ శక్తి అవార్డు గ్రహీత సింగరేణి కార్మికుడు ఏడుకోల పవన్ కుమార్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వా మి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ, జిల్లా డీసీసీ అధ్యక్షులు రఘు నాథ్ రెడ్డి, మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి లకు ధన్యవాదాలు తెలుపు తున్నానని అన్నారు.



తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు వచ్చేందుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధవం తంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.పట్టణ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన పవన్ కుమార్ కు పలువు రు సన్నిహితులు, కార్మికులు అభినందనలు తెలిపారు.



## ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై రెవెన్యూ అధికారులకు వినతిపత్రం

**మల్లాపూర్:మే21,(తెలంగాణ వాణి)**
ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తూకం వేయడం జాప్యం చేస్తున్నారని గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ రాతపూర్వక వినతి పత్రాన్ని అందజేశారు.కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవినీతిని అడ్డుకొని ధాన్యం కొనుగోలు సజావుగా సాగేటట్టు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తాళి తప్ప పేరుతో రైతులను నట్టేట ముంచుతూ క్వింటాలకు 10 కిలోలు తగ్గించి తూకం వేస్తున్నారని లేదంటే దిక్కునచోట చెప్పుకోమని కొందరు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు బెదిరింపులకు పాల్పడ్డట్లు నా దృష్టికి వచ్చిందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## గుర్తుతెలియని మృత దేహం లభ్యం

**పటాన్ చెరు, మే 21, (తెలంగాణ వాణి రిపోర్టర్):**



పటాన్ చెరు మండలంలోని ఇస్నాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గురు వారం ఉదయం 7 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని మృత దేహం లభ్యం అయినట్లు ఎస్ ఐ విద్యా చరణ్ రెడ్డి తెలిపారు. ఈ మగ మృత దేహం వయస్సు అందాజా 35-40 సంవత్సరాలు ఉంఉంటుం దన్నారు. , అతని శరీరంపై నలుపు రంగు టీ షర్టు, బూడిద రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. అతని ఎత్తు సుమారు 5'2 ఫీట్లు, చామానఛాయా రంగు కలిగి ఉన్నాడు అని తెలిపారు. ఈ గుర్తు తెలియని మృత దేహాన్ని పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పటాన్ చెరు నందు భద్ర పరచి నట్లు ఆయన తెలిపారు. ఈ వ్యక్తిని ఎవరైన గుర్తిస్తే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు.

## కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**రాజపేట మే:21(తెలంగాణ వాణి విలేఖరి)**
రాజపేట మండలం రఘునాథ పురం గ్రామానికి చెందిన మార్క నరసింహులు కల్లుగీత వృత్తి చేస్తూ కొద్దిరోజుల క్రితం తాడిచెట్టు పై నుండి జారిపడడం వల్ల వెన్నుపూసకు తీవ్ర గాయాలు కాగా, అతను ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని ఇంటి దగ్గరనే ఉంటూ ప్రస్తుతం మందులు వాడుతూ చికిత్స పొందుతున్నాడు. అతడు వృత్తి చేయలేని పరిస్థితిలో ఉండడం వలన తన కుటుంబం జీవించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటుందని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ విజ్ఞప్తి మేరకు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి ప్రతినిధి నాతి గణేష్ ,నర్సింలు కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధూపటి వెంకటేష్, నమిలే మహేందర్, సర్పంచ్ పల్లె సంతోష్, మాజీ ఎంపీటీసీ బుడిగ పెంటయ్య కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్, మండల కార్యదర్శి బత్తిని సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు సర్పంచ్ రంగ నరేష్ పాండవుల బసవరాజు గ్రామ సొసైటీ అధ్యక్షుడు బత్తిని బలరాం, వెంకటేష్, పరుష రాములు, డొంకెన భాస్కర్,యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**మందమర్రి మే 21 (తెలంగాణ వాణి విలేకరి)**

మందమర్రి పట్టణంలోని బి 1 క్యాంపు కార్యాల యంలో గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో భారత రత్న భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి ఆకారం రమేష్, సీనియర్ నాయకులు, సొత్కు సుదర్శన్, పైడి మల్ల నర్సింగ్, సంగి సంతోష్ తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత దేశం కోసం ప్రజల సంక్షే మం కోసం, బడుగు బల హీన వర్గాల అభ్యున్నతి కోసం , యువకులకు ఆదర్శంగా ఆనాడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నా రు.అంతే కాకుండా దేశ ప్రజలకోసం ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానికే చెందుతుందని గుర్తు చేశారు.ఆనాటి ఇంది రమ్మ రాజ్యం మళ్ళీ భారతదేశంలో రావాలి అంటే యువకులు రాహుల్ గాంధీ ప్రధాని కావాలి దేశంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవే యాలి అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన, ప్రజల సంక్షేమం అంది స్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.అలాగే చెన్నూరు నియోజక వర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి పార్ల మెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నాయకత్వం లో దాదాపుగా 700 వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగు తున్నాయని కొనియా డారు రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనం తుది దశ పనులను పరిశీలించిన కలెక్టర్






**నిజామాబాద్, మే 21 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిజామాబాద్ నగరంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవన సముదాయంను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులను, వాటి నాణ్యతను పరిశీలించారు. చివరి దశలో ఉన్న పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయించాలని, జూన్ 02వ తేదీ లోపు భవన సముదాయాన్ని సంబంధిత శాఖ అధికారులకు అప్పగించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సూచించారు. తుది దశ పనులను కూడా నాణ్యతతో పూర్తి చేయించి, సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనం దోహదపడనున్నందున ఎలాంటి సౌకర్యాలకు తావు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓసాయన్న, జిల్లా పంచాయతీరాజ్ అధికారి బావయ్య, ఈ.ఈ వీరానంద్, మెప్మా ఏపీడీ మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ డీసీసీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

**రాజీవ్ గాంధీ ఆశయాలు యువతకు స్ఫూర్తి:బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్, మే : 21 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ కుసుమ్ ఆలం, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఆధునీకరణకు, యువత సాధికారతకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి ఆయన వేసిన బాటే నేటి భారతదేశ పురోగతికి పునాది అని తెలిపారు. యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం ఎత్తివేతకు అంగీకారం

- కలెక్టర్ చొరవతో కుదిరిన సయోధ్య
- రాష్ట్రంలోనే తొలిసారిగా సర్పంచ్ లు, ట్రాన్స్ జెండర్లతో సమావేశం





**నిజామాబాద్, మే 21 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిజామాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాలలో ఇటీవల ట్రాన్స్ జెండర్ల రాకపై గ్రామ కమిటీలు నిషేధం విధిస్తూ తీసుకున్న నిర్ణయం విషయమై జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి మానవతా దృక్పథంతో స్పందిస్తూ సమస్యకు పరిష్కారం చూపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ట్రాన్స్ జెండర్లు, గ్రామ సర్పంచ్ లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సిరికొండ మండలం మైలారం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనతో పాటు మరికొన్ని గ్రామాల్లో జరిగిన ఉదంతాలపై ఎంతో సంయమనంతో కలెక్టర్ ఇరు వర్గాల వాదనలు విన్నారు. వివాహాది శుభకార్యాలు, గృహ ప్రవేశాలు, వ్యాపార ప్రారంభోత్సవాలు వంటి సమయాలలో ట్రాన్స్ జెండర్లు గ్రామాల్లోకి వచ్చి బలవంతంగా పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇచ్చేందుకు నిరాకరిస్తే అనుచిత ప్రవర్తనతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల సర్పంచ్ లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ట్రాన్స్ జెండర్ల వేషధారణలో కొంతమంది నకిలీలు సైతం వస్తున్నారని, వారి వల్ల మరింతగా ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. అందువల్లే గ్రామస్తుల ఏకాభిప్రాయం మేరకు ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం విధిస్తూ తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ బహిష్కరణ నిర్ణయాల వల్ల తాము గ్రామాలకు వెళ్లలేకపోతున్నామని, తమ గౌరవానికి భంగం కలుగుతోందని, జీవనోపాధి కోల్పోయామని ట్రాన్స్ జెండర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వేషధారణలో కొంతమంది నకిలీలు వ్యవహరిస్తున్న అసంబద్ధ వైఖరి కారణంగా తమపై ఆంక్షలు విధించడం భావ్యం కాదని ఆవేదన వెలిబుచ్చారు.

ఇరువర్గాల వాదనలు విన్న మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో సయోధ్య కుదిర్చారు. నకిలీల బెడదను నివారించేందుకు అర్హత కలిగిన వాస్తవంగా ట్రాన్స్ జెండర్లు అయిన వారికి సమగ్ర నిర్ధారణ చేసి జిల్లా సంక్షేమ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ ఐ.డీల ద్వారా నకిలీలను సులభంగా గుర్తిస్తూ, వారి బెడదను నివారించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ట్రాన్స్ జెండర్లు గ్రామాలకు వెళ్లినప్పుడు బలవంతపు వసూళ్లతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని, ఇష్టపూర్వకంగా ఇచ్చినది తీసుకోవాలని ట్రాన్స్ జెండర్లకు హితవు పలికారు. సమాజంలో అనేక మంది ట్రాన్స్ జెండర్లను శివాసత్తులుగా కొలుస్తూ, తమకు తోచిన మేరకు డబ్బులు ఇస్తుంటారని, ఆ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని హితవు పలికారు. ఇకపై ఎక్కడ కూడా బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయవద్దని సూచించారు. ఇందుకు ట్రాన్స్ జెండర్లు అంగీకరిస్తూ, ఇకపై తమ ప్రవర్తనను పూర్తిగా మార్చుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామాలలో వారి రాకపై నిషేధం విధిస్తూ ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించి, ఆంక్షలను ఎత్తివేసేందుకు గ్రామ సర్పంచ్ లు అంగీకారం ప్రకటించారు.

ఎంతో సున్నితమైన సమస్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ చూపి తనదైన శైలిలో పరిష్కరించడం పట్ల ట్రాన్స్ జెండర్లు, సర్పంచ్లు జిల్లా పాలనాధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, డీ.డబ్ల్యూ.ఓ పద్మ, ఏ.ఓ రాజబాబు, డీఎల్పీఓలు, ట్రాన్స్ జెండర్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి యువ ఇన్ఫ్లుయెన్సర్ల భాగస్వామ్యం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్, మే : 21 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

జిల్లాలోని పర్యాటక విశేషాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వినూత్నంగా నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన “99 రోజుల డిజిటల్ టూరిజం ఛాలెంజ్ -- రీల్స్ కాంపిటీషన్” విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా స్థానిక టి టి డి సి హాల్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని చారిత్రక దేవాలయాలు, అటవీ ప్రాంతాలు, ప్రకృతి అందాలు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, స్థానిక పండుగలను డిజిటల్ మీడియా వేదికగా దేశవ్యాప్తంగా పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా యువత పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఆనందదాయకమన్నారు. పోటీలో పాల్గొన్న ఇన్ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు రూపొందించిన వీడియోల నాణ్యత, సమయపాలన, సోషల్ మీడియాలో వచ్చిన అత్యధిక వీక్షణల ఆధారంగా విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా ఉపయోగించి జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ డిజిటల్ ప్రచారం ద్వారా హైదరాబాద్‌తో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర, దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటకులకు జిల్లా పర్యాటక విశేషాలు చేరువయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వినూత్న కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రథమ బహుమతి: 1.6 మిలియన్లకు పైగా వీక్షణలు సాధించిన ఆర్. సాయి కృష్ణ ద్వితీయ బహుమతి: పెందూర్ కిరణ్తృతీయ బహుమతి: జె. రవి, తోడసం కైలాష్ సంయుక్త విజేతలుగా నిలిచారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ఇతర క్రియేటర్లందరికీ “సర్టిఫికేట్ ఆఫ్ పార్టిసిపేషన్” అందజేసి వారి కృషిని కలెక్టర్ అభినందించారు. అనంతరం మీడియా ప్రతినిధులకు నూతన అక్రిడిటేషన్ కార్డులను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, టూరిజం అధికారి రవి కుమార్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, స్థానిక కళాకారులు, యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరించాలి

**ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల సమన్వయ సమావేశం**

**ఆదిలాబాద్ మే 21(తెలంగాణ వాణి)**




తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం( టాక్స్) ఆదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. రంగన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, విశాఖకు ఉక్కు మనకు తుక్కు కూడ లేదు:

తెలంగాణ పారిశ్రామిక ప్రగతిపై కేంద్రం వివక్ష: చూపుతున్నారు.

?తెలంగాణలోని అత్యంత వెనుకబడిన, గిరిజన ప్రాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామిక రంగానికి గుండెకాయ లాంటి ‘సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా’ (సిసిఐ) యూనిట్‌ను తుక్కు (స్క్రాప్) కింద అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. సుమారు 50 కోట్ల స్వల్ప విలువగల యంత్ర సామగ్రి వేలానికి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ టెండర్లు పిలవడం అంటే ఆ ప్రాంత ఆర్థిక, సామాజిక భవిష్యత్తును శాశ్వతంగా సమాధి చేయడమే. ఎన్నికలొచ్చినప్పుడల్లా ‘సిసిఐ పునరుద్ధరణ’ను ప్రధాన అస్త్రంగా వాడుకుని ఓట్లు దండుకున్న రాజకీయ శక్తులు, నేడు చేతులెత్తేయడం క్షమించరాని నేరం. అపారమైన సహజవనరుల లభ్యతను, పారిశ్రామిక సంపద అభివృద్ధికి గల అవకాశాలను గాలికి వదిలేసి, వేలాది కుటుంబాల ఉపాధి ఆశలను కేవలం ఇనుప ముక్కల ధరతో(తుక్కు) తూచడం పాలకుల సంకుచిత ఆర్థిక విధానాలకు నిదర్శనం.

?విశాఖ ఉక్కుకు నిధుల ఊపిరిపోసి నిలబెట్టిన కేంద్ర పెద్దలకు, ఆదిలాబాద్ సిసిఐ ప్లాంట్ విషయంలో మాత్రం కేవలం 50 కోట్ల స్క్రాప్ విలువ ఎందుకు కనిపిస్తోందో సమాధానం చెప్పాలి. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకున్నట్లే.. అదే తరహా చిత్తశుద్ధితో ఆదిలాబాద్ సిసిఐ ప్లాంట్‌కు కూడా ప్యాకేజీ ప్రకటించాలి. కేవలం 2,000 కోట్ల పెట్టుబడి పెడితే మళ్లీ బతికే అపార ఖనిజ సంపద కలిగిన ప్లాంట్‌ను తెగనమ్మడం తెలంగాణ పట్ల కేంద్రానికి ఉన్న వివక్షకు పరాకాష్ట.

?సమతుల్య వికాసం ద్వారా దీర్ఘకాలిక ప్రగతికి సాధ్యమౌతుంది. పరిశ్రమలను గ్రామీణ వెనుకబడిన ప్రాంతాలకు విస్తరించడం అనేది కేవలం ఉపాధి మార్గాల కల్పన మాత్రమే కాదు,సహజ వనరులను వినియోగించుకోవడంలో సమర్థవంతమైన పర్యావరణ నిర్వహణ,పరిరక్షణలో అత్యంత ముఖ్యం. రాష్ట్ర,దేశ స్థిరమైన అభివృద్ధికి బాటలు వేసింది. ఆర్థిక ఒడిదుడుకుల సమయంలో వివిధ రంగాలను సమన్వయం చేయడం కోసం సమతుల్య అభివృద్ధిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఇంతటి అపారమైన ఖనిజ సంపద, సిద్ధంగా ఉన్న రైల్వే కనెక్టివిటీ, సొంత టౌన్‌షిప్ మౌలిక వసతులు ఉన్నచోట కొత్తగా ఆధునిక మెగా సిమెంట్ హబ్‌ను నిర్మించడం కేంద్ర ప్రభుత్వానికి ఒక లెక్కలోనిది కాదు. ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే రాయితీలతో పోలిస్తే, ఒక వెనుకబడిన ప్రాంతాన్ని ఆదుకునేందుకు 2,000 కోట్ల పెట్టుబడి పెట్టడం పెద్ద భారం ఏమీ కాదు. లాభనష్టాల బేరీజుతోనే ప్రభుత్వాలు నడవాలనుకుంటే, ప్రజల సంక్షేమానికి అర్థమే లేకుండా పోతుంది.

?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచాలంటే కేవలం లేఖలకే పరిమితం కాకూడదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబులు చిత్తశుద్ధితో పూర్తి స్థాయిలో పోరాడి ఈ తుక్కు టెండర్లను తక్షణమే నిలిపివేయించాలి. కేంద్రం ఒకవేళ వెనక్కి తగ్గని పక్షంలో, రాష్ట్ర ప్రభుత్వమే రంగంలోకి దిగాలి. పరిశ్రమను పునఃప్రారంభించే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. తమ వాటాగా కొంత ఆర్థిక సహాయం చేసి కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెంచాలి.

?పరిశ్రమలంటే కేవలం హైదరాబాద్ చుట్టూ ఐటీ టవర్లు నిర్మించడం మాత్రమే కాదు, మారుమూల జిల్లాల్లోని వనరులను వాడుకుంటూ స్థానికులకు కూడు పెట్టడం. సమతుల్య ప్రాంతీయ వికాసం జరిగినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ఆదిలాబాద్ సిసిఐ ప్లాంట్‌ను తుక్కుగా మార్చడమంటే ఒక ప్రాంత ఆర్థిక ఆత్మగౌరవాన్ని కాలరాసి,స్థానిక స్వావలంబనకు విఘాతం కలిగిస్తుంది. ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థల వేళ్ళు నరికేయడమే అవుతుంది.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన పక్షపాత వైఖరిని వీడాలి. విశాఖ ఉక్కు తరహాలోనే ఆదిలాబాద్ సిసిఐకి కూడా ఆర్థిక ప్యాకేజీ ప్రకటించి పునరుద్ధరించాలి. తద్వారా వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచి తెలంగాణకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో, ఉపాధి కోల్పోయిన అడవి బిడ్డలు మరోసారి తీవ్రమైన ఉద్యమానికి సిద్ధమౌతున్నారు.

హిందువులను ఆదుకోండి.....

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి విలాస్ మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ ను పునరుద్ధించాలంటే ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ మంత్రి అమితాసా లకు వివరిస్తే నే సాధ్య మవుతున్నారు. దీనికి తెలంగాణాకు చెందిన బీజేపీ మంత్రులు, ఎంపీ లు, కలవాలని ఆయన పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం హిందూ ధర్మం, హిందువుల గురించి పదే పదే మాట్లాడుతుందని, మూత పడ్డ ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ లో ఐదు వేల కార్మికులలో 4700 మంది కార్మికులు హిందువులే అని, బీజేపీ ఒక్క సారి ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రవీందర్ కో కన్వీనర్ టాస్క్ ప్రకాష్ ప్రైవేట్ కాలేజీ అధ్యక్షుడు గోదం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ సిమెంట్ సాధన కమిటి విలాస్ ఎఐటియుసి కార్యదర్శి వెంకట్ నారాయణ న్యూ డెమోక్రసీ విజగిరి నారాయణ సిమెంట్ సాధన కమిటి కో కన్వీనర్ సిర్ర దేవేందర్ జ్వా× కార్యదశిఎడ్ల ఆశన్న కళాకారుడు,ఐనరాల రమణయ్యతుడుందెబ్బ నాయకులు వెట్టి మనోజ్, అర్క శేషారావు, సలాం అరుణ్, ఆత్రం గణపతి, తొడసం ప్రకాశ్ దదితరులుపల్గోనారు

# ఎల్లారెడ్డిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**ఎల్లారెడ్డి మే 21 తెలంగాణ వాణి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు, అలాగే పీసీసీ అధ్యక్షులు మరియు డీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాజీవ్ గాంధ దేశ ప్రధానిగా చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. “జై కాంగ్రెస్ -- జై రాజీవ్ గాంధీ” అంటూ నినాదాలు చేస్తూ వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల ఏఎంసీ చైర్మన్, ఏఎంసీ డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్, మైనార్టీ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు మరియు వివిధ అనుబంధ కాంగ్రెస్ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ నాయకుల నివాళి



**నిర్మల్-భైంసా:మే 21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు భైంసా పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.ఫరూక్ అహ్మద్,రమేష్ మాశెట్టి వార్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ సర్పంచ్‌లు సంజీవ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,చోండి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై ఎండీని కలిసిన మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి



**నిర్మల్ - ముధోల్: మే 21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి హైదరాబాద్‌లో గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్‌ను కలిసి ఇందిరమ్మ ఇండ్ల సమస్యలను వివరించారు.అర్హులైన నిరుపేదలు నా1లో రావాల్సి ఉండగా నా3 జాబితాలో చేరారని, దీంతో ఇండ్ల మంజూరులో ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు.మరోసారి సర్వే నిర్వహించి అర్హులను నా1 జాబితాలో చేర్చాలని కోరారు.భైంసా మండలం తిమ్మాపూర్‌లో 30 ఇండ్లకు ఫోటో క్యాప్చర్ కాక బిల్లులు ఆలస్యం అవుతున్నాయని వెల్లడించారు.సమస్యలపై స్పందించిన ఎండీ గౌతమ్ నిర్మల్ హౌసింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.

## పుష్కరిణిలో స్నానం ఆచరించిన గవర్నర్



**మహాదేవపూర్ :మే 21 తెలంగాణ వాణి**
జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని కాళేశ్వరంలో పవిత్ర సరస్వతీ అంత్య పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. త్రివేణి సంగమం వద్ద ఉదయం 5:43 గంట లకు తొలి పుష్కర స్నానం ఆచరించిన శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామిజీ పుష్కరాలను ప్రారంభించారు. కాళేశ్వరం లో జరిగే అంత్యపుష్యరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రత్యేక హెలి కాప్టర్‌లో సాయంత్రం 4గంటల కు కాళేశ్వరం చేరుకోనున్నారు. గవర్నర్ తొలి రోజు పుష్కర స్నానం ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సరస్వతీ ఘాట్‌లో జరిగే గోదావ రి నది హారతి, తెప్పోత్సవ కార్యక్రమం వీక్షించారు.

## విద్యార్థుల జీవితంపై ప్రభావం చూపుతున్న చేతిరాత

**పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక జిల్లా**



**వనపర్తి : మే 21, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
విద్యార్థుల అందమైన చేతిరాత వారి భావి జీవితంపై చక్కని ప్రభావం చూపుతుందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో న్యూ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిరాత శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ పిల్లల అందమైన చేతిరాత వారిలో క్రమ శిక్షణను,ఏకాగ్రతను, తప్పులు లేకుండా రాసే చిత్తశుద్ధిని అలవాటు చేస్తుందన్న పరిశోధకుల అభిప్రాయాన్ని గుర్తు చేశారు.చక్కని చేతిరాత విద్యార్థులకు మంచి మార్కులను,గురువుల అభిమానాన్ని పొందేలా చేస్తుందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు.వేసవి సెలవులలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వైపుగా ప్రోత్సహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో చేతిరాత శిక్షణ నిపుణులు తరుణ్ మాస్టర్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ దేశి రాములు,బండారు శ్రీనివాస్, నాగేశ్వర రెడ్డి, మద్దిలేటి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**తెల్లాపూర్ మే 21 ( తెలంగాణ వాణి)**
మాజీ ప్రధాన మంత్రి, ఆధునిక భారత నిర్మాణ శిల్పి శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన సందేశంలో రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువతకు అవకాశాలు కల్పించడంలో, సాంకేతిక రంగ అభివృద్ధికి పునాది వేయడంలో రాజీవ్ గాంధీ పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు.

## జిల్లా స్థాయి "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్,మే:21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
రేపటి (మే 22) జిల్లా స్థాయి "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమ నిర్వహణపై, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేపటి రోజున కలెక్టరేట్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించాలని పేర్కొన్నారు. సరిపడిన సీటింగ్ ఏర్పాటు



చేయాలని వివరించారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలని అన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వివరిస్తూనే, రాబోయే రోజుల్లో చేయబోయే పనుల గురించి వివరాలను తెలియజేయాలని చెప్పారు. వివిధ పథకాలు జిల్లా ప్రజలకు పొందిన లబ్ది వివరాలను వివరించాలన్నారు. అనంతరం రేపటి కార్యక్రమానికి సంబంధించి కలెక్టరేట్లో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, సిపిఓ జీవరత్నం, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, విద్యాశాఖ అధికారి భోజన్న, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిడబ్ల్యూఓ వినూత్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక

**విజయ్ నాయుడు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు**

**చర్ల, మే 21 (తెలంగాణ వాణి)**
స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు నాయకత్వంలో మండల కాంగ్రెస్ నాయకులు, లలు ధరించి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణపురంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన శామావేశంలో విజయ్ నాయుడు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవానికి కీలక పాత్ర వహించారన్నారు. ఆయన వ్యాఖ్యానాల ప్రకారం, టెలికాం రంగంలో జరిగిన మార్పులు, కంప్యూటర్ యుగానికి బుల్లెట్‌పాయింట్‌గా రాజీవ్ గాంధీని గుర్తించారు.
మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు మాట్లాడుతూ.. యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించేందుకు రాజీవ్ గాంధీ 18 ఏళ్లకే ఓటు హక్కును ప్రవేశపెట్టిన విషయం గుర్తుచేశారు. నవోదయ (జవహర్) విద్యాలయాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే చర్యలను ప్రస్తావించారు. స్థానిక సంస్థలు, పంచాయతీ రాజ్ వ్యవస్థల బలోపేతానికి అనేక రాజ్యాంగ సవరణలు చేసిన విధానం



ద్వారా దేశానికి ఆయన అందించిన సేవలను ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు పీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గప్రసాద్, డీసీసీ చీమల మరి మురళి, డీసీసీ జనరల్ సెక్రటరీ సోడి చలపతి, బీసీ సెల్ అధికారి ఆర్.వి. రమణ, ఎసీ సెల్ కారంపూడి సల్మాన్, ఎస్.టి. సెల్ తాటి రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందాల రమేష్, ఆవుల పూల రావు, ముంనేని అరవింద్, పోలినలంక రాజు, బ్రహ్మానంద రెడ్డి, గుండెపూడి భాస్కర్ రావు, మీడియా ప్రతినిధి శోభారాణి, కొత్తగూడెం ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, మాజీ ఎంపీటీసీ కుంజా నాగేశ్వరరావు, చంటి మునిగాలా సాగర్ పూజారి రమణయ్య,



మునిగేలా వేంకటనాథ్, మేడబత్తిని వాసు, మనోహర్, శంకర్, శివ, వంశీ, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, ఆలం ఈశ్వర్, రాము, తోకల దిలీప్, కుమార్, తాటి బాలకృష్ణ, సోమరాజు, దానావైపేట్ నిరోషా, దేవరపల్లి తెల్లం కన్నయ్య, శ్యామల గోవిందు, తెల్ల మురళి, పోడియం జగదీష్, చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సామ్రాజ్యం, చిన్న మునిలేరు సర్పంచ్ సామల సీత, సత్యనారాయణపురం సర్పంచి చిక్కాల గౌతమి, కలివేరు ఉపసర్పంచ్ రుక్మిణి ఇతర స్థానిక నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# నిర్బంధం నీడలో రాకేష్ ప్రథమ వర్ధంతి

**హసన్ పర్తి మే21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
గత సంవత్సరం చతిస్గడ్ రాష్ట్రంలోని గుండెకోట్ లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో సిపిఐ మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తో పాటు 23 మంది చనిపోయారు అందులో చింతగట్టు గ్రామానికి చెందిన రాకేష్ కూడా ఉన్నాడు ఈరోజు చింతగట్టు గ్రామంలోని రాకేశ్ ఇంటి వద్ద సంస్మరణ సభ నిర్వహించగా సభను ఉద్దేశించి ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాకేష్ ను స్మరించుకుంటూ ఆ కుటుంబ సభ్యులు ఎంతో ఆవేదనకు గురయ్యారు రాకేష్ చనిపోయిన తర్వాత ఆ కుటుంబం చతిస్గడ్ రాష్ట్రానికి వెళ్లి తన కొడుకు యొక్క శివాన్ని ఇవ్వాలని కుటుంబ సభ్యులు అడగగా కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ నుండి మార్చురికి మార్చురీ నుండి పోలీస్ స్టేషన్ కి పలుమార్లు తిప్పి చివరికి శవాలను ఇవ్వలేము సంతకాలు పెట్టండి మేము ఇక్కడే ధహనా సమస్కారాలు చేస్తామని అక్కడున్న పోలీస్ ఆఫీసర్లు తెలపగా దానిని నిరసిస్తూ చతిస్గడ్ లో ఒక ర్యాలీని కూడా నిర్వహించడం జరిగింది. అయినా కూడా చతిస్గడ్ ప్రభుత్వం కనికరించకుండా అక్కడ అందరిని దహనం చేసింది చివరికి మా కొడుకు యొక్క బూడిదన్న మాకు ఇవ్వండి మా సాంప్రదాయ ప్రకారం మేము అక్కడ కర్మకాండ జరుపుకుంటామని అడిగిన అక్కడి పోలీసులు నిరాకరించారు దానితో ఎంతో మనస్థాపానికి గురైన కుటుంబం తిరిగి ఇంటికి చేరుకున్నారు ఇది జరిగి సరిగ్గా సంవత్సరం కావస్తున్నది ఇన్ని రోజులు ఆ కొడుకును తలుచుకుంటూ తన చివరి చూపు కూడా దక్కనందుకు ఎంతో ఆవేదనకు గురయ్యారు కొడుకును స్మరించుకుంటూ వాళ్ళ ఇంటి ఆవరణలో ఒక చిన్న స్మారకం నిర్మించుకుంటే ఇక్కడి పోలీసులు అత్యంత దుర్మార్గంగా ఆ కుటుంబాన్ని చిన్న పిల్లలతో సహా పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి



నిర్బంధించి ఇంటి ఆవరణలో నిర్మిస్తున్న స్మారకాన్ని జెసిబితో కూల్చివేసి అక్కడున్న సిమెంట్ బస్తాలను సలాకను తీసుకొని పోయే హక్కు పోలీసులకు ఎక్కడిది అని ప్రశ్నించారు ఇది అనైతికమైన అప్రాజస్వామికమైన చర్యగా తాను అభివర్ణించాడు ఆరు గ్యారెంటీలు కాదు ఏడవ గ్యారెంటీగా హక్కుల పరిరక్షణ అంటే ఇదేనా ప్రజలు జీవించే హక్కును హరించడమేనా ప్రజల యొక్క వ్యక్తిగత జీవితంలోకి చొరబడి దాడులు చేయడమేనా ఏడవ గ్యారెంటీ అంటూ ప్రభుత్వాన్ని విమర్శించారు అలాగే 20వేల మందితో దాడి చేసి బూర రాకేష్ తో పాటు 23 మందిని చంపేశారు అందులో ఆదివాసి మహిళలు ఉన్నారు భేటీ పడావో బేటి బచావో అంటే ఈ దేశ మహిళలను బూటకపు ఎన్కౌంట్లు పేరుతో చంపడమేనా అంటూ బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఈ దేశంలో రోజురోజుకీ నిరుద్యోగం పెరిగిపోతుంది నిరుద్యోగాన్ని ఎట్ల నిర్మించాలని ప్రభుత్వం ఆలోచించాలి ప్రపంచ దేశాలలో 35 దేశాలు ఆకలితో అలమటేలుతున్నాయి అందులో మనదేశము ఒకటి మరి మనదేశంలో ఆకలిని ఎట్లా తీర్చాలి ప్రజలందరికీ తిండిని ఎట్ల కల్పించాలి అనేది ప్రభుత్వాలు ఆలోచన చేయాలి అలాగే రూపాయి విలువ డాలర్ తో పోల్చుకుంటే నేటి 90 రూపాయలకు పడిపోయింది దాని నుంచి ఎట్లా అధిగమించాలి ఈ ద్రవ్యోల్భణంను ఎట్లా అధిగమించాలి అని భారత ప్రభుత్వం ప్రణాళికలు వేసుకొని ప్రజల పక్షాన నిలబడి ప్రజలను బ్రతికించుకోవాల్సిన బాధ్యత ఉండాల్సి ఉంటుంది కానీ దానికి విరుద్ధంగా ఇవాళ బిజెపి ప్రభుత్వం క్రిస్టియన్లకు వ్యతిరేకంగా ముస్లింలకు వ్యతిరేకంగా దళితులకు వ్యతిరేకంగా ఆదివాసులకు వ్యతిరేకంగా ముందుకు పోతూ ఉన్న సందర్భంలో మనం మాట్లాడుతున్నా ం. ఇది బిజెపి యొక్క అసమార్థత మైనటువంటి పాలనగా మనం అర్థం చేసుకోవాలి. ప్రజలలో ఆకలి ఉన్నంతకాలం దోపిడి ఉన్నంతకాలం కుల వివక్ష ఉన్నంతకాలం ఈ దేశంలో ప్రజాస్వామ్యయుతంగా రాజ్యాంగబద్ధంగా పోరాటాలు నిర్మించబడతాయి పోరాటాలు ప్రజలు చేస్తూనే ఉంటారు దానికి పౌర హక్కుల సంఘం ఎప్పుడు వాళ్ళతో కలిసి పని చేస్తుందని తెలియచేస్తున్నాం రాకేష్ యొక్క సంస్మరణ సభకు అధ్యక్షులుగా అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజమ్మ వహించగా ఇందులో పాల్గొన్నవారు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్క నారాయణరావు పౌరాకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ కుమారి భూరం అభినవ్ కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు శాంతక్క భవాని మరియు జిల్లా కమిటీ సభ్యులు కవిత అనిత వారితోపాటు జయంత్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పాణి పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు

## వేద ఘోషల మధ్య ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు

**మహాదేవపూర్ మే 21 తెలంగాణ వాణి**
త్రివేణి సంగమంలో తొలి పుష్కర స్నానాలు.. భారీగా తరలివచ్చిన భక్తులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో సరస్వతి నది అంత్య పుష్కరాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ త్రివేణి సంగమం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఉదయం 5.43 గంటలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం కాగా వేలాది మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.గోదావరి, ప్రాణహిత నదుల సంగమ ప్రాంతంలో అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్కరుడిని ఆహ్వానిస్తూ వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గణపతి పూజతో పుష్కర మహోత్సవాలకు అంకురార్పణ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవదాయ శాఖ సలహాదారు గోవింద హరి దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అత్యంత అరుదైన ఈ సరస్వతి పుష్కరాల్లో భాగంగా శంకర విజయేంద్ర సరస్వతి స్వామి తొలి పుష్కర స్నానాలు నిర్వహించారు. అనంతరం శ్రీ కాళేశ్వర



ముక్తీశ్వర స్వామి, శ్రీ శుభానంద దేవి, సరస్వతి మాతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## శోభా దేవికి కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం

**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( మే 21) :**
హనుమకొండ జిల్లా,హసన్‌పర్తి మండలం, భీమారం గ్రామానికి చెందిన బూర శోభా దేవి కాకతీయ విశ్వవిద్యాలయం నుండి తెలుగు విభాగంలో పిహెచ్.డి (డాక్టరేట్) పట్టా పొందారు. తెలుగు శాఖ సీనియర్ ఆచార్యులు పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఆమె "నల్లగొండ జిల్లా కథా సాహిత్యం" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు శోభా దేవి పిహెచ్.డి పూర్తి చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి



ఆచార్య కట్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.?గతంలో తెలుగు విభాగంలో ఎం.ఏ (పీజీ)లో రెండు బంగారు పతకాలు (గోల్డ్ మెడల్స్) సాధించిన శోభా దేవి, ప్రస్తుతం కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.?ఈ సందర్భంగా డాక్టర్ బూర శోభా దేవి మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీ. రామచంద్రం, ఆర్ట్స్ డీన్ ఆచార్య సురేష్ లాల్,తన సిద్ధాంత గ్రంథ పర్యవేక్షకులు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాగా, డాక్టరేట్ సాధించిన శోభా దేవిని తెలుగు శాఖాధిపతి డాక్టర్ లింగయ్య,బి.ఓ.ఎస్ చైర్మన్ ఇ కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్,అధ్యాపకులు డాక్టర్ కర్రె సదాశివ్, డాక్టర్ కోమల,డాక్టర్ స్వామి నాయక్,డాక్టర్ ఆగపాటి రాజు మరియు తెలుగు విభాగం సిబ్బంది,పరిశోధకులు, విద్యార్థులు శోభా దేవికి శుభాకాంక్షలు తెలిపారు.

## మా గిరిజనులకు లబ్ధిలేని ఇసుక క్యారీలు మాకొద్దు

**-కలెక్టర్ ను కలిసి కంప్లైంట్ ఇచ్చిన ముత్తారం గ్రామ ప్రజలు**




**ములుగు,మే21(తెలంగాణ వాణి)**

:ముత్తారం మహిళా గిరిజన ఇసుక లేబర్ కాంట్రాక్ట్ పరస్పర సహకార సంఘంలిమిటెడ్ ల పేరుగల ఇసుక సొసైటీ కమిటీ కి చెందిన కొంతమంది ముత్తారం గ్రామస్తులు గురువారం అనగా 21/5/2026 ములుగు కలెక్టర్ నీ కలిసి మాకు డీజిల్టేషన్ వద్దని ఈ రాంపుల వల్ల కాంట్రాక్టర్లు మాత్రమే లబ్ది చేగురుతున్నారని మా గిరిజనులకు ఎటువంటి లాభం లేదని లారీ లెవలింగ్ తప్ప గ్రామానికి గుడ్ విలుగానీ ఇంతవరకు బోనస్ గానీ గత ఆరు సంవత్సరాల నుండి మూడు టర్మ్ లు నడిచిన సొసైటీని మార్చకపోవడం సొసైటీ మార్చమని అడిగిన మేము రాంప్ పెట్టినం అవసరమైతే మిమ్మల్ని తీసేస్తాం అని బెదిరిస్తున్నారని కలెక్టర్ కి మొరపెట్టుకున్నారు అంతేకాకుండా గ్రామంలో తమని కులం నుంచి వేలేసారని తమకు రావాల్సిన ఆరు లక్షలు గ్రామ పెద్ద దగ్గరే ఉంచుకున్నారని శుభకార్యాలకు అశుభకార్యాలకు తమను పిలవట్లేదని రాంపుల వల్ల ఒక కుటుంబంలోని అందరు విడిపోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు ఇసుక బ్రోకర్ల మాట విని గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా ఏమైనా సర్వేలు చేస్తే చట్టపరంగా కంప్లైంట్ పెడతామనీ అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు ఎలక్షన్లో కూడా రేసింగ్ కాంట్రాక్టర్ పేరుతో రాజకీయం చేస్తున్న కొంతమంది ఆగడాలను అరికట్టవలసిందిగా కలెక్టర్ ని గ్రామస్తులు వేడుకున్నారు

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం:

**---జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత**

**ములుగు,మే21(తెలంగాణ వాణి)**



:ప్రతిభావంతులైన 5-18 సంవత్సరాలలోపు బాల బాలికల నుండి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం 2026 జులై 31వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ములుగు జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ధైర్య సాహసాలు,నూతన ఆవిష్కరణలు,సామాజిక సేవ, పర్యావరణం,క్రీడలు,కళలు ఑ సంస్కృతి,శాస్త్ర ఑ సాంకేతిక రంగాల్లో అసమాన ప్రతిభ కనబరిచిన బాలలు ఈ అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తులను పిల్లలు స్వయంగా గానీ, వారి తల్లిదండ్రులు, సంబంధీకులు, పౌరులు గానీ సమర్పించవచ్చని తెలిపారు. అలాగే పిల్లల హక్కులు, సంరక్షణ కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు కూడా అర్హులైన పిల్లల తరఫున దరఖాస్తు చేయవచ్చని సూచించారు.దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరిస్తారని, అర్హులైన వారు https://awards.gov.in వెబ్‌సైట్‌లో 2026 జులై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం బాల రక్ష భవన్ (దీ=దీ), ములుగును సంప్రదించవచ్చని లేదా 8639601782, 9440615158 ఫోన్ నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆధునిక భారత రాజ్యంగా నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి**



**చౌటుప్పల్, మే 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో రాజీవ్ స్మారక భవనం లో రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 36 వ వర్ధంతి కార్యమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రపంచ దేశాల లో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు సాంకేతిక విప్లవం కంప్యూటర్ యుగాన్ని తీసుకొచ్చారని, 21ఏళ్ల వయస్సు నుండి 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ అన ఆయన బహుముఖ ప్రజ్ఞా శాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, రాజీవ్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు జింద్రు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం ఏ ఖయ్యూం, కార్యదర్శి నల్ల నరసింహ, నాయకులు చింతల సాయిలు, ఆవుల యేసు దాసు, కంచర్ల జంగయ్య, మాదని గోపాల్, బండమీద ఎల్లయ్య, ఎండీ చాంద్ పాషా, ఉదారీ యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం నమోదు ఇంచార్జ్"వద్దిరాజు"

**కొత్తగూడెం మే 21 (తెలంగాణ వాణి)**



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియలో భాగంగా 119 నియోజక వర్గాలకు ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇంచార్జీలను ప్రకటించారు. ఈ క్రమంలోనే కొత్తగూడెం నియోజకవర్గ సభ్యత్వ నమోదు చేయించేందుకు ఇంచార్జ్ గా బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ను నియమించడం జరిగింది. దీంతో నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలలొ ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**తెల్లాపూర్ మే 21 ( తెలంగాణ వాణి)**

మాజీ ప్రధాన మంత్రి, ఆధునిక భారత నిర్మాణ శిల్పి శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన సందేశంలో రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువతకు అవకాశాలు కల్పించడంలో, సాంకేతిక రంగ అభివృద్ధికి పునాది వేయడంలో రాజీవ్ గాంధీ పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు.

# భరోసా కేంద్రం ప్రజలకు అండగా నిలిచే సేవా వేదిక

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

**వనపర్తి , మే 21, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

వనపర్తి జిల్లా కేంద్రంలో డిఎస్పి ఆఫీస్ నందు భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , ఐజి చౌహాన్ , వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి , అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, డిఎస్పి గిరిబాబు ప్రారంభించారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ భరోసా కేంద్రం జిల్లా ప్రజలకు అండగా నిలిచే నమ్మకమైన సేవా వేదికగా పనిచేస్తూ,సమస్యల్లో ఉన్న ప్రతి కుటుంబానికి భరోసా కేంద్రం ద్వారా తక్షణ సహాయం అందజేస్తుంది అని అన్నారు.ప్రజల కష్టాలను దగ్గరగా తెలుసుకుని పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారికి ధైర్యం చెప్పే వేదికే భరోసా కేంద్రం పనిచేస్తుందని అన్నారు.గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు భరోసా కేంద్రం సేవలను విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నము అని అన్నారు.ప్రజాసేవే మా ధ్యేయం,



భరోసా కేంద్రం ఆ సేవలకు ప్రతీకగా నిలుస్తోంది అని తెలిపారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఎలాంటి అత్యాచారాలు జరగకుండా సహకరించాలని అన్నారు. భరోసా కేంద్రం ద్వారా జిల్లాలో క్రైమ్ రేటు తగ్గించేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు



రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కోర్ట్ ప్లీడర్ కిరణ్ కుమార్, వనపర్తి మండల్ సింగల్ విండో అధ్యక్షుడు సహదేవుడు, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు ద్వార పోగు విజయ్ బాబు,ఎంట్ల రవి, శ్రీనివాస్ రెడ్డి, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రీల్స్‌తో ములుగు పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలి

- **లోకల్ టు గ్లోబల్‌గా ములుగు జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి తెలియజేయాలి**
- **జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు,మే21(తెలంగాణ వాణి):**

ఇన్‌ఫ్లుయెన్సర్లు రీల్స్‌తో ములుగు జిల్లా పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలని,లోకల్ టు గ్లోబల్‌గా ములుగు జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు గురువారం ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గారు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్'పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ములుగు జిల్లా టూరిజంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కాంపిటీషన్‌పై ఇన్‌ఫ్లుయెన్సర్లు,మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లతో జిల్లా కలెక్టర్ ముఖాముఖిచర్చించారు. రీల్స్ కాంపిటీషన్ విధివిధానాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బహుమతుల వివరాలు తదితర అంశాలను వారికి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా మొదటిసారిగా వినూత్న పద్ధతిలో ములుగు జిల్లాలోని అనేక పర్యాటక ప్రాంతాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్' నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.



ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలపై 4ఖ వీడియో క్వాలిటీతో రీల్స్ సమర్పించాల్సి ఉంటుందని, ఆసక్తి కలవారు తమ వీడియోలను మే 21వ తేదీ నుంచి మే 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని, ఆన్‌లైన్ విధానంలో డీపీఆర్‌ఓ రఫీక్ 99483 92976, ఏపీఆర్‌ఓ వేణు 9494970535 నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించవచ్చని పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి జూన్ 2వ తేదీన ప్రథమ బహుమతి రూ.21,000, ద్వితీయ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి రూ.10,000 అందించబడు తుందన్నారు. ములుగు జిల్లాలో ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి పర్యాటక కేంద్రాలు,జలపాతాలు, అభయారణ్య అందాలు,గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కలగలిసి అనేక పర్యాటక ప్రాంతాలు ప్రకృతి వైవిధ్యభరితంగా నెలవై ఉన్నాయని పేర్కొన్నారు. జూన్ మాసం నుంచి పర్యాటక ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉంటుందని, వారందరికీ ములుగు జిల్లా సాదర ఆహ్వానం పలుకుతుందన్నారు. రీల్స్ కాంపిటీషన్ ద్వారా ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలకు మంచి బ్రాండింగ్ వచ్చే విధంగా పూర్తి వివరాలతో పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రీల్స్‌ను రూపొందించాలన్నారు.

# వరి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

- **వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా**
- **ఆర్డీవో కి వినతిపత్రం అందజేత**

**చౌటుప్పల్ మే 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు కదారి కల్పనా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపి మాటలు చెప్పి కడుపు కోడుతున్నారని యాసంగి సీజన్లో వరికోతలు పూర్తి అయ్యి రైతులు పండించిన వరి ధాన్యం కల్లాలోకి వచ్చి నెల రోజులు కావస్తున్న ఇంత వరకు కాంటాలు 30 శాతం మాత్రమే పూర్తి అయినాయి. మళ్ళీ 15 రోజులలో ఖరీఫ్ సీజన్ మొదలు కావస్తున్నప్పటికి వరి ధాన్యం కొనుగొలు





చేయలేకపోతున్నారు అని అన్నారు. రాష్ట్రం మొద్దు నిద్ర లో ఉండి ప్రకటనలకే పరిమితం అవుతున్నా రు తప్పా కొనుగొలు మందకొడిగా సాగుచున్నవని ధాన్యం తుకాలో 41 కిలో ల 100 గ్రాములకు, బదులు 42 కిలోలు తుకం వేస్తున్నారు. రైస్ మిల్లర్లు మరియు ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారు. ఇప్పటికైన అదికారులు చొరవ తీసుకొని అకాల వర్షాల నుండి రైతులు పండించిన ధాన్యం కొనుగొలు వేగవంతం చేసి తుకాలలో తేడా లేకుండా చూడలని అన్నారు. కొద్ది రోజులలో ధాన్యం కొనుగొలు ప్రక్రియ ఎత్తి వేస్తారని రైతులలో భయాం దోనలు మొదలైనవి అనీ,కావున కల్లాలలోకి వచ్చిన వరి ధాన్యం అకాల వర్షాల వలన పాడైన పూర్తి భాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# యువతపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన కామెంట్స్ ని వ్యతిరేకించండి

- **సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

**చుంచుపల్లి మే 21 (తెలంగాణ వాణి)**

నాలుగు రోజుల కిందట సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ యువతపై చేసిన కామెంట్స్ ని యావత్ యువత మొత్తం వ్యతిరేకించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని రుద్రంపూర్ లో డివిజన్ నాయకులు ఎన్ సంజీవ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ యువతకు ఆదర్శంగా ఉండి వారి యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ప్రభుత్వాన్ని విచారించాల్సిన ఒక ప్రధాన న్యాయమూర్తి ఈ భారత దేశ యువతపై కాక్రోచ్ (బొద్దింక) లతో పోలుస్తూ యువత మొత్తం వివిధ రంగాలలో బ్లాక్మెయిల్ చేస్తూ ఈ వ్యవస్థ పైన దాడి చేస్తున్నానని వారు వ్యతిరేకించారు. చదువుకున్న యువత పని



పాట లేకుండా కొంతమంది జర్నలిస్టులాగా మేధావుల్లాగా సోషల్ మీడియా యాక్టివిటీగా ఆర్టిఐ ద్వారా బ్లాక్ మెయిల్ చేస్తూ ఈ వ్యవస్థ పై దాడి చేస్తున్నారని ఇదంతా టైం పాస్ వ్యవహారాలని ఆయన అనడం సరైనది కాదని వారు అన్నారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి వాటిని భర్తీ చేయడం లేదు చదువుకున్న యువత ఉద్యోగాలు లేక కన్న తల్లిదండ్రులకు కుటుంబానికి మూడు పూటలా తిండి పెట్టలేని పరిస్థితి ఏర్పడింది అలాంటి చరణంలో వారికి అండగా నిలవాల్సిన కోర్టులు యువతని కించపరుస్తూ మాట్లాడడం సరైనది కాదని వారి విమర్శించారు. ఇప్పటికైనా యువతని చీడపురుగులతో పోల్చకుండా ఆదర్శవంతమైనటువంటి మహోన్నతులతో పోలుస్తూ వారికి ఉద్యోగ ఉపాధి లు కల్పించాలని సౌకర్యాలు నెలకొల్పాలని ఆ వైపున ఆలోచన ఉండాలి తప్పితే యువతను కించపరిచే విధంగా ఉండకూడదని వారన్నారు. తక్షణమే ప్రధాన న్యాయమూర్తి తన పదాలను వెనక్కి తీసుకోవాలని ఇలాంటి కామెంట్స్ ఉన్నత స్థాయిలో ఉన్న వారు చేయవలసినటువంటివి కావని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ సంజీవ్ విజయ్ కుమార్ అశోక్ రమేష్ జి వెంకన్న కే సతీష్ కోటి తాతారావు,పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లోని డివిజన్‌లలో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దాలి

- **కాంగ్రెస్ నేతలు**
- **55వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీ ఏర్పాటు**

**కొత్తగూడెం మే 21 (తెలంగాణ వాణి)**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అర్హులందరికీ అందేలా కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. రాష్ట్ర పిసిసి- డిసిసి ఆదేశాల మేరకు కొత్తగూడెం కార్పొరేషన్ లో అన్ని డివిజన్ల లొ కాంగ్రెస్ పార్టీ- ప్రజాసంఘాల కమిటీలను నిర్మాణం చేయాలని తీసుకున్న నిర్ణయం లో భాగంగా 55వ డివిజన్ కూలీ లైన్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీని 69 మందితో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ డివిజన్ కమిటీల ఏర్పాటు సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల మురళి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వై.శ్రీనివాసరెడ్డి ఉపాధ్యక్షులు మంద హనుమంతు డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు రావి రాంబాబు, కనుకుంట్ల శ్రీనివాస్ సింగర హరి హరన్,, జల్లి శ్రీలక్ష్మి, ఆకునూరు సుప్రియ, ఎండి దావూద్, దుంపల రాజేష్ తదితర కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదామని, సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు తీసుకుపోతున్న సీఎం





రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడదామన్నారు. కాంగ్రెస్ పార్టీని అన్ని డివిజన్స్ లో నిర్మాణ పరంగా బలమైన శక్తిగా ప్రజలకు అండగా బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే 20 డివిజన్ల కమిటీలు పూర్తి చేయడం జరిగిందని త్వరలో అన్ని డివిజన్లకు కమిటీలను పూర్తి చేయడం జరుగుతుందని వారు వెల్లడించారు.కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు అధిక ధరలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ అనేక సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో ప్రజలకు అండగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని ఉమ్మడి జిల్లాలో రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తుందన్నారు. త్వరలోనే అర్హులైన రెండు లక్షల మందికి పెన్షన్లు ఇంకా రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు 10 లక్షల వరకు ఇన్సూరెన్స్ తదితర అన్ని రకాల పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కృషి చేయడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు.



# ఒక్కసారి మోసం చేస్తే జీవితాంతం క్షమించకూడదా?

తెలిసో తెలియకో ఏదో ఒకసారి చీటింగ్ చేస్తే తప్పేం కాదంటోంది హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. అలా అని మోసం చేయడాన్ని తాను సమర్థించడం లేదని చెప్తోంది. రకుల్ కథానాయికగా నటించిన తాజా చిత్రం 'పతీ పత్నీ ఔర్ వో దో'. ఇటీవల రిలీజైన ఈ హిందీ సినిమా ఇప్పటివరకు రూ.30 కోట్లకు పైగా రాబట్టింది. పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో విజయవంతంగా ఆడుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ఆయుష్మాన్ ఖురానా, హీరోయిన్లు సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ ఓ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు పార్ట్‌నర్ మోసం చేస్తే ఒప్పుకుంటారా? అన్న ప్రశ్నకు ముగ్గురూ విభిన్నంగా స్పందించారు. మొదటగా సారా అలీ ఖాన్.. మోసం చేయడం సరికాదు, కానీ మోసం జరిగితే మాత్రం కచ్చితంగా సారీ చెప్పాలి అంది. దానికి రకుల్ కూడా అవునని వంత పాడింది. అయితే ఆయుష్మాన్ ఖురానా మాత్రం పెళ్లయ్యాక ప్రత్యేక షరతులుంటాయి.

ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగి, దానికి బాధపడుతూ నిజాయితీగా సారీ చెప్పినప్పుడు క్షమించేయడమే ఉత్తమం. మనిషన్నాక చిన్నపాటి పొరపాట్లు చేస్తూనే ఉంటాడు. వాటిని పెద్దగా చూడకూడదు. అయితే పొరపాట్లు చేయడమే పనిగా పెట్టుకోవడం మాత్రం సరికాదు అన్నాడు. అలాగైతే ఒకసారి చీట్ చేస్తే క్షమించేయొచ్చా? అని సారా అడగ్గా కుదరదని రకుల్ బదులిచ్చింది. కానీ, అంతలోనే మళ్లీ మాట మార్చేసింది. 'ఎవరైనా అనుకోకుండా పొరపాటు చేస్తే మాత్రం క్షమించేయొచ్చు. ఎందుకంటే జీవితం చాలా పెద్దది. ఒక్క పొరపాటు చేసినందుకు జీవితాంతం అవతలి వ్యక్తిని క్షమించకుండా ఉండటం కరెక్ట్ కాదు. అలా అని ఇది నా జీవితానికి, నా భర్తకు వర్తించదు' అని రకుల్ పేర్కొంది.

# బర్త్‌డే రోజు తారక్ స్పెషల్ పోస్ట్.. వాటిని పరిచయం చేస్తూ..



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఇంట్లో కొత్త అతిథులు వచ్చి చేరాయి. రెండు అందమైన రామచిలుకలు తారక్‌తో కలిసి ఆడుకుంటున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలను ఎన్టీఆర్ తన బర్త్‌డే (మే 20) సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. వాటికి అసాహి, యూహి అని పేర్లు పెట్టినట్లు తెలిపాడు. ఇవి జపనీస్ పేర్లు. అసాహి అంటే సూర్యోదయం, యూహి అంటే సూర్యాస్తమయం అని అర్థం. జపాన్ దేశంపై తనకున్న ప్రేమతోనే పెంపుడు పక్షులకు జపనీస్ పేర్లు పెట్టినట్లు వెల్లడించాడు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

**తారక్ కెరీర్ మొదలైందిలా..**

దివంగత నటుడు ఎన్టీరామారావు నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్. తాత ఎన్టీఆర్ నటించిన బ్రహ్మర్షి విశ్వామిత్రలో బాలనటుడిగా తొలిసారి తెరపై కనిపించాడు. నిన్ను చూడాలని చిత్రంతో హీరోగా మారాడు. స్టూడెంట్ నెం.1, ఆది, అల్లరి రాముడు, సింహాద్రి, ఆంధ్రావాలా, యమదొంగ, అదుర్స్, నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, ఆర్ఆర్ఆర్.. ఇలా అనేక హిట్ చిత్రాల్లో నటించాడు.

**సినిమా**

చివరగా తెలుగులో దేవర: పార్ట్ 1తో హిట్ అందుకున్నాడు. హృతిక్ రోషన్ వార్ 2 మూవీతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. కానీ, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో డ్రాగన్ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది జూన్‌లో విడుదల కానుంది. అలాగే తారక్ చేతిలో దేవర 2 కూడా ఉంది.



# ఆకట్టుకునేలా 'రమణి కళ్యాణం' ట్రైలర్

ఈ మధ్యకాలంలో ప్రేక్షకులు భారీ యాక్షన్, హంగామా కంటే మనసుకు దగ్గరయ్యే కథలకే ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉండే క్లీన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్స్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అలాంటి ఓ మూవీ 'రమణీ కళ్యాణం'. ఇప్పటికే టీజర్, టైటిల్ సాంగ్‌తో ఆకట్టుకోగా ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేశారు. కోల్పోయిన ప్రతి వారి దగ్గర ఒక కథ ఉంటుంది అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. సంజన ఆర్జే ఒ సింగర్. తనకి చుపులేదు. మరోవైపు నడవలేని స్థితిలో ఉంటాడు రాజ్. ఈ రెండు పాత్రల మధ్య ప్రేమ ఎలా పుట్టింది? చివరకు ఏమైందనేదే కాన్సెప్ట్. విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వం వహించారు. సూర్య వశిష్ట, దీప్షిక చంద్రన్ హీరోహీరోయిన్లుగా నటించారు. 'కోర్ట్' ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్ రాశారు. మే 22న అంటే ఈ శుక్రవారమే సినిమా థియేటర్లలోకి రానుంది.

# ఫ్లాప్ ఇచ్చిన డైరెక్టర్‌తో చై మూవీ!



ఆనందం, రన్, సండైకోళి (పందెం కోడి), పయ్యా (ఆవారా), అంజాన్ (సికిందర్) వంటి పలు విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు లింగుస్వామి. నిర్మాతగానూ పలు సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ఈయన ఇటీవల మంచి హిట్ కోసం ప్రయత్నిస్తున్నారనే చెప్పాలి. సండైకోళి చిత్రంతో విశాల్‌కు సూపర్ హిట్ చిత్రాన్ని ఇచ్చిన లింగుస్వామి ఇటీవల దానికి సీక్వెల్‌గా పందెం కోడి 2 చిత్రాన్ని చేశారు. అది అంచనాలను అందుకోలేకపోయింది.

**చిన్న గ్యాప్ తర్వాత..**

ఆ తర్వాత టాలీవుడ్ హీరో రామ్‌పోతినేని కథానాయకుడిగా ది వారియర్ చిత్రాన్ని చేశారు. కానీ ఈ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న ఈయన సంగీత దర్శకుడు విద్యాసాగర్ వారసుడిని హీరోగా పరిచయం చేయడానికి సిద్ధం అయ్యారు. అయితే ఆ చిత్రం ఏమైందో గానీ తాజాగా నాగచైతన్యతో మూవీ చేయబోతున్నట్లు సమాచారం. ఇది మంచి యాక్షన్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టెయినర్‌గా ఉంటుందని సమాచారం. ఈ మధ్య తండేల్ చిత్రంతో మంచి సక్సెస్ అందుకున్న నాగ చెతన్య ప్రస్తుతం వృషకర్మ అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం తర్వాత లింగుస్వామి దర్శకత్వంలో నటించే అవకాశం ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తమిళంలో వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో కస్టడీ సినిమా చేసి చేతులు కాల్చుకున్న చై.. లింగుసామితో సినిమా చేస్తాడా? లేదా? చూడాలి!



## చిక్కుల్లో 'ధురంధర్ 2'.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు!

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన బాలీవుడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' చుట్టూ ఇప్పుడు చట్టపరమైన వివాదం ముసురుకుంది. ఈ సినిమాలో సాయుధ దళాల రహస్యాలను, వారి కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందంటూ ఢిల్లీ హైకోర్టులో ఒక ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. సశస్త్ర సీమా బల్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దీపక్ కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే బుధవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమా అనేది కల్పిత కథ ఆధారంగా తెరకెక్కినప్పటికీ.. దేశ భద్రతా దళాల్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యక్తం చేసిన ఆందోళనలను, అభ్యంతరాలను అంత తేలికగా తీసిపారేయలేం. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను న్యాయస్థానం ఆదేశించింది. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్యధర్ కాంబినేషన్‌లో స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ధురంధర్ 2' గత మార్చి నెలలో విడుదలై సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విదేశాల్లో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, భారతీయ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఇండియాలో ఈ సినిమా జూన్ 4 నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్ కానుంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com